FNCC

# NEWS LETTER

## August 2026




## FILMNAGAR CULTURAL CENTER

Dr. D. Ramanaidu Building, Road No. 6, Filmnagar,
Jubilee Hills, Hyderabad-96. Ph: 040-23636100 & 040-29556121
web : www.filmnagarculturalcenter.com, Email: fncc123@gmail.com

FNCC



# MESSAGE FROM THE HON. SECRETARY

**ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ కుటుంబ సభ్యులందరికీ నమస్కారం.**

ఆగష్టు మాసంలో మన కల్చరల్ సెంటర్లో జరిగిన మూడు కార్యక్రమాలు ఎంతో తృప్తిని కలిగించాయి.

15 ఆగస్టు మనదేశానికి స్వతంత్రం వచ్చిన రోజు. బ్రిటిష్ పాలనకు చరమ గీతం పాడి స్వయంపాలన మొదలుపెట్టి 79 సంవత్సరాలు పూర్తయి 80వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భగా జరుపుకున్న స్వతంత్ర దినోత్సవం.

ప్రతివారికి దేశంపట్ల అభిమానం, ప్రేమ, గౌరవం ఉండాలి. మన సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర పట్ల అవగాహన ఉండాలి.

ఈ దేశ పౌరుడుగా మన హక్కులే కాదు బాధ్యతలు కూడా తెలియాలి. మనం నిర్వహించిన కార్యక్రమం ఆ స్ఫూర్తిని నింపిందని మేము భావిస్తున్నాము.

ఆగస్టు 21న మనం సీనియర్ సిటిజన్ల దినోత్సవం ఘనంగా జరుపుకున్నాము. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో సీనియర్ సభ్యులు హాజరయ్యారు. ఎంతో మంది ఉత్సాహంగా, సంతోషంగా పాల్గొని సాటి సభ్యులతో ఆనందాన్ని, తమ అనుభూతులను పంచుకున్నారు.

మన సీనియర్ సభ్యులు, వారి అనుభవాలు యువతరానికి ఎంతో అవసరం. మన సీనియర్ సభ్యులను గౌరవించుకోవడం మన బాధ్యత. ప్రతి సంవత్సరం ఆగష్టు 21 సీనియర్ సభ్యుల సమావేశం జరుపుతున్నాము. చాలామంది సభ్యులను ఒకే చోట చూడటం అంతులేని ఆనందాన్ని కలిగించింది.

23 ఆగస్టు ఆదివారం రోజు మర్చిపోలేని రోజు.

639 మంది యువతి, యువకులకు ఓటు హక్కు కల్పించి వారందరికీ ఫిలింనగర్ కల్చరల్ కార్డులను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యువతి యువకులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. అయితే వీరందరూ కల్చరల్ సెంటర్‌కు తరచుగా వస్తూ కార్యనిర్వాహక కమిటీకి తమ సూచనలు తెలియజేస్తూ, అభివృద్ధికి దోహదం చెయ్యాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఒక తరం తరువాత మరో తరం వచ్చి బాధ్యతలు చేపట్టడం జరుగుతుంది. ఆ మహత్తర బాధ్యత ఇప్పుడు యువతరం మీద వుంది. ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్ భవిష్యత్తులో కూడా నిరాఘాటంగా కొనసాగుతుందనే నమ్మకం మాకుంది.

ఈ రెండు సవంత్సరాల కాలంలో ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ కార్యదర్శిగా పనిచేసినందుకు ఎంతో సంతృప్తి ఉంది. నాతో పాటు పనిచేసిన కార్యవర్గ సభ్యులకు, నాకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించిన సభ్యులందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**మీ కార్యదర్శి**
**తుమ్మల రంగారావు**

FNCC

## Management Committee 2024-2026

President
**Sri K.S. Rama Rao**

Vice-President
**Sri S.N. Reddy**

Secretary
**Sri Tummala Ranga Rao**

Joint Secretary
**Sri K. Sadasiva Reddy**

Treasurer
**Smt. Jujala Shailaja**

### Committee Members

Sri Kaja Surya Narayana
Sri K. Murali Mohan Rao
Sri S. Navakanth
Sri Bhaskar Naidu
Sri J. Balaraju
Sri Edida Sathish (Raja)
Sri V.V. Gopala Krishnam Raju (Venu)
Sri Ch. Vara Prasada Rao
Sri Koganti Bhavani

This magazine is for circulating among Members of FNCC only

## IMPORTANT NOTICE TO MEMBERS

**Sub:** Obtaining of services at FNCC on the strength of his/her own Membership Card - Reg.

* * *

As per Rules of the FNCC, a Member of the FNCC is allowed to avail services/facilities at the FNCC on the strength of Membership-Card issued on his/her name only. Membership Card is an ID-Card for any Member. It should be used by the Card-holder only.

As per procedure approved by the Mgt. Committee / General Body since long, ***Member who is shown in the membership Card should be present on the Table to get service or to order service for his/her guest.*** Any time, the Club management may ask for membership Card of the Member and the member should show his membership Card when asked for by the management to extend service to the member or his/her guest.

No Member is entitled to have access towards any facility or obtain service at any facility on the strength of other Member's membership Card. Such practice is against to the rules of the FNCC and it amounts to an offence on the part of the members concerned.

***In the interest of the FNCC, all Members are hereby requested to utilise the services in the FNCC on the strength of the membership Cards issued on their respective names only.***

**Tummala Ranga Rao**

**Hon. Secretary**

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

15 ఆగస్టు 2026 శనివారం రోజు స్వతంత్ర భారతదేశంలో ఓ విశిష్టమైన రోజు.

ఆ రోజు మనం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను జరుపుకున్నాము. న్యూఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

అలాగే వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తియైన సందర్భం మరియు "వికసిత్ భారత్–2047 కోసం యువ శక్తి" అనేవి ప్రధానంగా ఈ వేడుకల్లో ప్రతిబింబించాయి.

స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మన ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్లో కూడా మువ్వన్నెల జెండాను అధ్యక్షులు కె.ఎస్.రామారావు ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ప్రత్యేక అతిథులుగా సీనియర్ నటులు, మన సభ్యులు, ఇటీవలే పద్మశ్రీ అవార్డులను స్వీకరించిన మాగంటి మురళి మోహన్, గద్దె బాబురాజేంద్రప్రసాద్ విచ్చేశారు. ఆటల్లో విజయం సాధించిన మన కల్చరల్ సెంటర్ సభ్యులకు మురళి మోహన్, రాజేంద్ర ప్రసాద్ బహుమతులను అందించారు.

ఈ వేడుకల్లో మన కల్చరల్ సెంటర్ దత్తత తీసుకున్న పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభాపాటలవాలను ప్రదర్శించారు. కల్చరల్ సెంటర్ ఉపాధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి, కార్యదర్శి తుమ్మల రంగారావు, సంయుక్త కార్యదర్శి సదాశివరెడ్డి, కోశాధికారి శైలజ, ఇతర కార్యవర్గ సభ్యులు, ఎంతో మంది సభ్యులు పాల్గొన్నారు.



















SUBHAS CHANDRA BOSE









## Events we had



# ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

ఆగస్టు 21, 2026 శుక్రవారం రోజు మన కల్చరల్ సెంటర్లో వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా జరిగింది.

సూపర్ స్టార్ కృష్ణ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి అధిక సంఖ్యలో సీనియర్ సభ్యులు హాజరయ్యారు.

1988 లో అమెరికా అధ్యక్షుడుగా ఉన్న రోనాల్డ్ రీగన్ ఆగస్టు 21వ తేదీని జాతీయ వయోవృద్ధుల దినోత్సవంగా ప్రకటించారు.

అప్పటి నుంచి ఆగస్టు 21వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా వయోవృద్ధుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

ఈ సమావేశం ఆహ్లాదకరమైన సంగీతంతో ప్రారంభమైంది. సీనియర్ సభ్యులంతా ఒకచోట కలిసి మనసు విప్పి మాట్లాడుకోవడానికి ఇది సరైన వేదిక. సభ్యులకు కావలసిన ఆహార పానీయాలను సమకూర్చారు. అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

అధ్యక్షుడు కె.ఎస్.రామారావు, ఉపాధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి, కార్యదర్శి తుమ్మల రంగారావు, సంయుక్త కార్యదర్శి సదాశివరెడ్డి, కోశాధికారి శైలజతో పాటు ఎంతోమంది సీనియర్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


























Events
we had

# ఓటు హక్కు వచ్చిన నవతరంతో సమావేశం




23 ఆగస్టు ఆదివారం రోజు నూతనంగా ఓటు హక్కు ఇచ్చిన యువతరంతో ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ కార్యనిర్వాహక కమిటీ సమావేశమైంది. సి.బి.ఎన్. హాలులో జరిగిన ఈ సమావేశంలో ఓటు హక్కు వచ్చిన యువతి యువకులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

చాలాకాలంగా అసోసియేట్ కేటగిరిలో వున్న పిల్లలకు ఓటు హక్కు కల్పించాలని సభ్యులు అడుగుతున్నారు. ఇంతకాలానికి 639 మంది యువతి యువకులకు ఓటు హక్కు కల్పిస్తూ వారికి నూతన కార్డులను అధ్యక్షుడు కె.ఎస్.రామారావు, ఉపాధ్యక్షుడు ఎస్.ఎన్. రెడ్డి, కార్యదర్శి తుమ్మల రంగారావు, సంయుక్త కార్యదర్శి సదాశివరెడ్డి, కోశాధికారి శైలజ, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు సెప్టెంబర్‌లో జరిగే మన కల్చరల్ సెంటర్ ఎన్నికల్లో తమ హక్కును ఉపయోగించుకోవచ్చని అధ్యక్షుడు కె.ఎస్.రామారావు తెలిపారు. మన కల్చరల్ సెంటర్‌ను ముందుకు తీసుకెళ్లవలసిన మహత్తరమైన బాధ్యత యువతరం మీదనే ఉందని, కల్చరల్ సెంటర్ అభివృద్ధిలో వీరు కీలక పాత్ర పోషించాలని అభిలషిస్తున్నట్లు రామారావు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హాజరైన సభ్యులందరికీ నూతన కల్చరల్ సెంటర్ కార్డులను అందించారు.

## అభినందనలు

ఇటీవల కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో నిర్వహించిన 17వ సౌత్ జోన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజులపాటి ఏక్తా పూర్ణిమా సరయు, D/o రాజులపాటి వెంకట కృష్ణరావు (నాని కృష్ణ), FM-284 విశేష ప్రతిభ కనబరిచింది.

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (SATS) తరఫున పోటీల్లో పాల్గొన్న ఆమె, 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో జూనియర్, యూత్ మరియు మహిళల కేటగిరీలలో అద్భుత ప్రదర్శన చేసి మూడు స్వర్ణ పతకాలను కైవసం చేసుకుంది.

ఈ విజయంతో తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన రాజులపాటి ఏక్తా పూర్ణిమా సరయును క్రీడా వర్గాలు, అధికారులు, క్రీడాభిమానులు మరియు FNCC సభ్యులు అభినందించారు.





# ఆంగికం, ఆహార్యం, అభినయం, వాచకం
# షావుకారు జానకి పెట్టని ఆభరణాలు



తెలుగు సినిమా రంగంలో షావుకారు జానకిది అద్వితీయమైన స్థానం. తల్లిదండ్రుల ఇష్టానికి వ్యతిరేకంగా సినిమా రంగంలో ప్రవేశించినా, కట్టుకున్న వాడు స్వార్థపరుడుగా మారిపోయాడని తెలిసి, ముగ్గురు పిల్లల తరువాత వివాహ బంధాన్ని రద్దు చేసుకొని, ఒంటరి మహిళగా, ధీరోదాత్త నటిగా జీవనం సాగించి ఎందరికో స్ఫూర్తిప్రదాతగా నిలిచారు.

తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషా చిత్రాల్లో నటించిన షావుకారు జానకి, సినిమా రంగంలో ఎవరి సహకారం, ప్రోత్సాహం లేకుండా స్వయంగా ఎదిగి, ఒదిగిన మహానటి. 1950లో 'షావుకారు' చిత్రంతో మొదలైన ఆమె నట ప్రస్థానం 2023లో విడుదలైన 'అన్నీ మంచి శకునములే' చిత్రం వరకు కొన సాగింది. ఈ ఏడు దశాబ్దాలలో ఆమె ఎన్.టి.రామారావు, అక్కినేని నాగేశ్వర రావు, ఎం.జి.ఆర్., శివాజీ గణేశన్ లాంటి మహానటులతో నటించారు. చిన్నప్పుడు మహాత్మా గాంధీ మద్రాసు వచ్చినప్పుడు వారికి పాలు, వేరుశనగ పప్పులు అందించి ఆశీస్సులు అందుకున్న జానకి ఆ తరువాత జవహర్ లాల్ నెహ్రూ, బాబు రాజేంద్ర ప్రసాద్, ఇందిరా గాంధీ లాంటి నేతలతో మాట్లాడిన అదృష్టవంతురాలు. జీవిత చరమాంకంలో భారత ప్రభుత్వం ఆమెను పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది.



2026 ఆగష్టు 21న 94వ ఏట జానకి భౌతికంగా దూరమయ్యారు.

1931 డిసెంబరు 12న రాజమండ్రిలో టేకుమళ్ళ వెంకోజీరావు, శచీదేవి దంపతులకు జానకి జన్మించారు. వీరిది కన్నడ మధ్వ బ్రాహ్మణ కుటుంబం. తండ్రి వెంకోజీ రావు ఇంగ్లాండులో మూడేళ్ళపాటు పేపర్ మాన్యు ఫాక్చరింగ్ అండ్ కెమికల్ ఇంజనీరింగ్ చదివి వచ్చాడు. తరువాత పేపర్ పరిశ్రమలో పనిచేశాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో తిరిగారు. అలా మద్రాసులో వున్నప్పుడు ఆమె రేడియో నాటికల్లో పాల్గొనడం మొదలు పెట్టింది. ఆమె స్వరం చాలా మాధుర్యంగా ఉండేదని, ఉచ్చారణ చాలా స్పష్టంగా ఉండేదని ప్రశంసించే వారు.

ఒకరోజు నిర్మాత దర్శకులు బి.ఎన్. రెడ్డి గారు రేడియో స్టేషన్‌కు వచ్చి, 'అమ్మాయ్... జానకి సినిమాల్లో హీరోయిన్‌గా అవకాశం ఇస్తా, నటిస్తావా?' అని అడిగారు. అంతటి దర్శకుడు స్వయంగా వచ్చి అడగగానే 'ఓ చేస్తా' అని చెప్పింది. ఇంట్లో ఆ విషయం చెప్పగానే తల్లిదండ్రులు బాగా చివాట్లు పెట్టారు. అలాంటి ఆలోచనలు మానుకో అని హెచ్చరించారు. ఇక ఆలస్యం చేస్తే తమకు చెప్పకుండా సినిమాల్లోకి వెళ్ళి పోతుందేమో అనే భయంతో రేడియోలో పనిచేసే శంకరమంచి శ్రీనివాసరావు అనే ఇంజనీర్‌కు ఇచ్చి 1947లో వివాహం చేశారు. అప్పటికి ఆమె వయసు 16 సంవత్సరాలే. అస్సాం రాష్ట్రం గౌహతిలో కుటుంబం వున్నప్పుడు జానకి భర్తతో అక్కడికి వెళ్లారు. అప్పుడు జానకి చెల్లెలు కృష్ణకుమారి 10వ తరగతి చదువుతుంది. ఆమె





పుస్తకాలు జానకి చదవడం చూసిన  భర్త నువ్వు కూడా చదివి పరీక్షలు రాయి అని ప్రోత్సహించాడు. అలా జానకి 10వ తరగతి చదివి పాసయ్యింది. తరువాత వీరిద్దరూ మద్రాసుకు తిరిగి వచ్చారు. అప్పటికి జానకికి కూతురు జన్మించింది.

అదే సమయంలో జానకికి మళ్ళీ సినిమా అవకాశం వచ్చింది. అయితే ఈసారి భర్తను ఒప్పించి ఒకే చెప్పింది. అదే 'షావుకారు'. దర్శకుడు ఎల్.వి.ప్రసాద్‌తో నాగిరెడ్డి, చక్రపాణి నిర్మించిన చిత్రం. ఈ చిత్రంలో ఎన్.టి. రామారావు కథానాయకుడు కాగా జానకి నాయికగా పరిచయమైంది. ఈ చిత్రం తరువాత జానకి పేరుతో మరో నటి ఉన్నందువల్ల తన పేరును షావుకారు జానకిగా మార్చుకుంది.

1952లో 'వలయపతి' అనే తమిళ సినిమాలో అవకాశం వచ్చింది. 1953లో ఎన్.టి.రామారావు స్వంత చిత్రం 'పిచ్చి పుల్లయ్య' సినిమాలో అవకాశం వచ్చింది. తాతినేని ప్రకాశరావు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో షావుకారు జానకి సోదరి కృష్ణకుమారి కూడా నటించడం విశేషం. 1954లో 'దేవకాన్నిక' అనే కన్నడ సినిమాలో నటించింది. అదే సంవత్సరం హెచ్.ఎమ్.రెడ్డి సమర్పణలో ఎన్.టి.ఆర్. కథా నాయకుడుగా రూపొందిన 'వద్దంటే డబ్బు' సినిమాలో నటించింది. 1955లో అక్కినేని కథా నాయకుడుగా 'రోజులు మారాయి' సినిమాలో నటించింది. ఈ సినిమా ఘన విజయం సాధించింది. అదే సంవత్సరం 'కన్యాదానం', 'పసుపు కుంకుమ', 'చెరపకురా చెడేవు', 'కన్యాశుల్కం' చిత్రాల్లో నటించింది. ఆ తరువాత జానకి నట ప్రస్థానం నిరాఘాటంగా సాగింది.

తెలుగు, తమిళ, కన్నడ భాషలతో పాటు హిందీలో కూడా ఒక సినిమాలో నటించారు.

షావుకారు జానకికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి పుట్టిన తరువాత ఇద్దరికీ మనస్పర్థలు వచ్చి విడిపోయారు. తాను సంపాదిస్తుంటే ఆస్తులను మాత్రం అతని పేరుతో కొనుక్కుంటున్నాడని తెలిసి విడాకులు ఇచ్చేశారు.

పదవ తరగతి వరకే చదివినా ఆ తరువాత ఆమె పుస్తకాలు చదివి తెలుగుతో పాటు ఇంగ్లీష్‌లో కూడా అనర్గళంగా మాట్లాడటం నేర్చుకున్నారు. సినిమా రంగంలో వున్నా జానకి తనదైన పరిధిలోనే ఉండటం నేర్చుకున్నారు. రేడియాలో పనిచేస్తున్న రోజుల నుంచి ఇంటి నుంచి భోజనం తీసుకెళ్లడం అలవాటు, ఆ అలవాటే సినిమా షూటింగ్‌లప్పుడు కూడా కొనసాగించింది. ఇంటికి అతిథులను ఆహ్వానిస్తే ఆమె ఎంతో ఆత్మీయంగా వారికి సేవచేయడం అలవాటు.

జానకి ఆహార్యం, అభినయం, వాచకంతో ఆయా పాత్రల్లో పరకాయ ప్రవేశం చెయ్యడం అలవాటు. చివరివరకు ఆమె అంకిత భావంతో పనిచేశారు. ఎన్నో చిరస్మరణీయమైన పాత్రల్లో నటించారు.





ఆమె పెద్ద కుమార్తె యజ్ఞ ప్రభ కుమార్తె వైష్ణవి అరవింద్ కూడా అమ్మమ్మ వారసత్వంతో నట జీవితంలో ప్రవేశించింది.

ఆమె నట జీవితంలో ఎన్నో ప్రశంసలు, అవార్డులు వచ్చాయి. 1970లో ఇరు కోడుగల్ చిత్రంలో ఉత్తమ నటిగా తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డు, దక్షిణాది భారత సినిమా రంగానికి చేసిన కృషికి 1984లో ఫిల్మ్‌ఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు – సౌత్ పురస్కారం 1985లో మహానటి సావిత్రి అవార్డు, అదే సంవత్సరం అరిజోనాలోని వరల్డ్ యూనివర్శిటీ నుంచి గౌరవ డాక్టరేట్, 1987లో సంసారం ఒక చదరంగం చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా నంది అవార్డు, 1989లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గోల్డెన్ అవార్డు, 1990లో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఎంజీఆర్ అవార్డు, 2000లో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు జీవిత సాఫల్య పురస్కారం, కర్ణాటక నుంచి శ్రీ కృష్ణ దేవరాయ అవార్డు, 2004లో నడిగర్ తిలగం శివాజీ జీవితకాల సాఫల్య పురస్కారం, 2007లో అమూల్యం చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా నంది అవార్డు, అదే సంవత్సరం తెలుగు సినిమా వజ్రోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో సత్కారం, 2013లో సైమా జీవితకాల సాఫల్య పురస్కారం, 2015లో కర్ణాటక ప్రభుత్వం నుండి రాజ్యోత్సవ అవార్డు, 2019లో వండర్ ఉమెన్ అవార్డ్స్, 2020లో తమిళనాడు ప్రభుత్వం పురచ్చి తలైవి డాక్టర్ జె.జయలలిత పేరుతో ప్రదానం చేసిన కలైమామణి అవార్డు, 2022లో భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ఆమె స్వీకరించారు.

అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1980లో సినిమా వారి కోసం ప్రవేశపెట్టిన 'రఘుపతి వెంకయ్య' అవార్డుకు, 1996లో సినిమా ప్రముఖుల కోసం ప్రవేశపెట్టిన ఎన్.టి.ఆర్. జాతీయ అవార్డుకు, 2005లో ప్రవేశపెట్టిన అక్కినేని జాతీయ అవార్డుకు షావుకారు జానకిని మాత్రం ఎంపిక చెయ్యకపోవడం గమనార్హం.

షావుకారు జానకి ఆత్మాభిమానం కలిగిన మహిళ. సినిమాల్లో అవకాశాలు ఇవ్వమని ఎవరినీ ప్రాధేయ పడలేదు. కీర్తించడం, కాకా పట్టడం అసలు తెలియదు. అలాగే అవార్డుల కోసం ఎవరితోను సిఫార్సులు చేయించలేదు. అందుకే భారత ప్రభుత్వం కూడా చాలా ఆలస్యంగా జానకి గారికి పద్మశ్రీ ప్రదానం చేసింది.

అయినా ఎప్పుడు తన అసంతృప్తిని, అసహనాన్ని ఆమె వెల్లడించలేదు. హుందాగా వ్యవహరించిన సంస్కారం మూర్తీభవించిన నటి షావుకారు జానకి. ఆమె జీవితం ఈ తరం నటీమణులకు స్ఫూర్తిదాయకం.

– 'కళారత్న' **భగీరథ,**

సీనియర్ జర్నలిస్ట్

# ONE

by MSN

NEOPOLIS

EXPANSIVE
4BHK RESIDENCES
FROM **7.5 CR***




MSN REALTY
CRAFTING BETTER SPACES
TG RERA NO: P02400009393 | rera.telangana.gov.in
HMDA NO: 011159/BP/HMDA/2925/SKP/2024
THE STORY ABOVE ALL STOREYS
SCAN FOR LOCATION
RESERVE YOUR PRIVATE VIEWING
9142 135 135
www.msnrealty.com
SCAN FOR WEBSITE
CORPORATE OFFICE:
MSN Realty H. No. 2-91/10 & 11 , Laxmi Cyber City, Whitefields, Kondapur, Hyderabad, Telangana, India - 500084
SITE ADDRESS:
ONE by MSN, Plot No 1, NEOPOLIS, Kokapet, Hyderabad, Telangana - 500075
NAREDCO TELANGANA
Member of CREDAI HYDERABAD
ICICI Bank
DISCLAIMER: All norms and requirements pertaining to the environment, fire services, HMDA rules and regulations have been adhered to while designing One by MSN. The pictorial representation herein are merely creative imagination. Actual product may differ from what is indicated herein. The photographs contained herein may be stock/rendered photography used for illustrative purposes only. MSN Urban Ventures LLP reserves all rights on this offer & can change terms without any intimation/notice.




# ELECTIONS FOR NEW MGT.COMMITTEE & 33rd ANNUAL GENERAL BODY MEETING ON 27th SEPTEMBER, 2026

Elections for the New Management Committee for the period 2026 – 2028 will be held from 09.00 AM to 03.30 PM on 27th September,2026, Sunday in FNCC. Members who are having Voting Rights shall be allowed to exercise their Vote as per Bye-Laws.

33rd Annual General Body Meeting will be held on 27th September,2026 from 05.30 PM. Entry into the Annual General Body Meeting is allowed only to those Members who have Voting rights. Members' cooperation is solicited in this regard.

# AN APPEAL TO MEMBERS

Members are requested not to use abusive language towards Staff, as they are also a part of the FNCC family. In the larger interest of the FNCC, Management will be compelled to take disciplinary action against erring Member in this regard.

Kindly cooperate to keep "harmonious industrial relations" in the FNCC between the Members and the Staff.

***"Members are requested to take care of your personal belongings. Management will not be responsible for any loss or damage."***

**- Management Committee**

ANANDA VILLAS

MAGNA GROUP
we build values

# OWN YOUR
## PRIVATE ESTATE
ULTRA LUXURY GATED COMMUNITY

**7 ACERS | 45 VILLAS**



PRICE STARTS FROM 9 CR*

**POSSESSION BY DECEMBER 2026**

**LANDMARK OPPOSITE BIRLA OPEN MINDS INTERNATIONAL SCHOOL**

+91 - 9121348123 | TELLAPUR

**RERA NO : P01100004487**

# PROVISIONAL INCOME & EXPENDITURE ACCOUNT FOR THE MONTH OF JULY, 2026

## Monthly Report : Cards, Liquor, Canteen, Sports Center & Rooms

## DIVISION OF INCOME SECTION WISE - JULY, 2026

| PARTICULARS | INCOME JUNE, 26 Amt. (Rs.) | INCOME JULY, 26 Amt. (Rs.) |
|---|---|---|
| **Purchases-Provisions** | **87,03,761** | **86,28,640** |
| Add : Opening Stock | 9,01,811 | 11,83,441 |
| Total Stock : | 96,05,572 | 98,12,081 |
| Less : Closing Stock | 11,83,441 | 12,00,769 |
| **Total Consumed Stock :** | **84,22,131** | **86,11,312** |
| **Purchases-Liquor** | **15,00,106** | **14,82,921** |
| Add : Opening Stock | 1,93,85,597 | 1,75,90,118 |
| Total Stock : | 2,08,85,703 | 1,90,73,039 |
| Less : Closing Stock | 1,75,90,118 | 1,52,22,569 |
| **Total Consumed Stock :** | **32,95,585** | **38,50,470** |
| **Purchases- Beverages** | **1,82,085** | **1,88,127** |
| Add : Opening Stock | 59,614 | 62,536 |
| Total Stock : | 2,41,699 | 2,50,663 |
| Less : Closing Stock | 62,536 | 58,601 |
| **Total Consumed Stock :** | **1,79,163** | **1,92,062** |
| **Purchases-Cigarettes** | **33,000** | **34,920** |
| Add : Opening Stock | 39,653 | 38,483 |
| Total Stock : | 72,653 | 73,403 |
| Less : Closing Stock | 38,483 | 41,448 |
| **Total Consumed Stock :** | **34,170** | **31,955** |
| **Purchases-Cards** | **1,38,062** | **1,28,184** |
| Add : Opening Stock | 62,308 | 87,186 |
| Total Stock : | 2,00,370 | 2,15,370 |
| Less : Closing Stock | 87,186 | 92,402 |
| **Total Consumed Stock :** | **1,13,184** | **1,22,968** |
| **Total Stock Consumed for the month** | **1,20,44,233** | **1,28,08,767** |
| Sales for the month | | |
| Canteen Sales-Regular | 42,79,424 | 44,15,568 |
| Canteen Sales-Party | 68,09,586 | 65,83,518 |
| Total Canteen Sales for the month | 1,10,89,010 | 1,09,99,086 |
| Liquor Sales-Regular | 36,17,180 | 39,30,057 |
| Liquor Sales-party | 3,51,887 | 4,10,893 |
| Liquor Offer Sales - Regular | 5,41,617 | 8,31,093 |
| Liquor Offer Sales - Senior Citizen | 13,583 | 11,810 |
| Total Liquor Sales for the month | 45,24,267 | 51,83,853 |
| Card Sales (Total Receipts 18,95,250 - GST 90,250) | 16,51,000 | 18,05,000 |
| Total Card Sales | 16,51,000 | 18,05,000 |
| Beverages-Regular | 1,34,884 | 1,36,865 |
| Beverages-Party | 1,55,642 | 1,72,961 |
| Total Beverage Sales for the month | 2,90,526 | 3,09,826 |
| Cigarettes- Sales-Regular | 38,358 | 35,124 |
| Cigarettes- Sales-Party | - | 1,091 |
| **Total Cigarettes Sales for the month** | **38,358** | **36,215** |
| **Overall Sales for the month** | **1,75,93,161** | **1,83,33,980** |

# PROVISIONAL INCOME & EXPENDITURE ACCOUNT FOR THE MONTH OF JULY, 2026

## Monthly Report : Cards, Liquor, Canteen, Sports Center & Rooms

## DIVISION OF INCOME SECTION WISE - JULY, 2026

| PARTICULARS | INCOME JUNE, 26 Amt. (Rs.) | INCOME JULY, 26 Amt. (Rs.) |
|---|---|---|
| **Add : Other Income :** | | |
| Guest Rooms Rent charges | 14,71,443 | 15,30,240 |
| Library Cess | 43,135 | 43,516 |
| Facility Charges | 73,700 | 73,600 |
| Subscription Fee (From Members) | 14,25,713 | 14,57,244 |
| Subscription Fee (From Dependent Members) | 16,800 | 22,675 |
| Subscriptions - Billards | 3,048 | 4,829 |
| Subscriptions - Gym | 62,250 | 64,583 |
| Subscriptions - Shuttle | 23,319 | 27,844 |
| Subscriptions - Yoga | 3,810 | 3,429 |
| Subscriptions - Tennis | 28,636 | 35,250 |
| Subscriptions - Pickle Ball | 10,435 | - |
| Subscriptions - Swimming Pool | 88,856 | 81,162 |
| Aqua Woga & Aqua Zumba Guest Receipts | 27,033 | 17,796 |
| Sale of Shuttle Cocks | 1,16,075 | 1,19,362 |
| Guest Charges-Tennis / Shuttle | 54,031 | 62,349 |
| Guest Fee - Canteen /Affiliated Member | 2,58,360 | 2,47,900 |
| Interest received from over due bills | 55,254 | 76,317 |
| Banquet Hall Rent Charges | 1,50,000 | 1,10,000 |
| Terrance/Pool Area Rent/Conference Hall | 68,000 | 1,15,000 |
| Home Theatre rent | 14,000 | 10,000 |
| Business Center Charges | 14,600 | 18,200 |
| Sale of Application Forms | 19,000 | 8,000 |
| Postage & Courier charges received from Members | 76,405 | 77,025 |
| Commission on SPA | 1,54,543 | 1,63,058 |
| Commission on Fruit Juices | 20,943 | 25,345 |
| Commission on Coffee Shop Sales | 29,048 | 25,851 |
| Parcel Box Receipts | 1,19,371 | 1,18,454 |
| Cards Room Reservation Charges (Affiliations) | 55,000 | 70,000 |
| Maintenance Charges - Banquet Parties | 1,61,500 | 1,66,500 |
| Sale of Iron Scrap / Old A/cs / Scrap materials Etc., | - | 36,736 |
| Women Entertainment Receipts (Regular) | 23,950 | 10,200 |
| Interest received from Banks | 45,573 | 22,516 |
| Cancellation charges Guest Rooms (8,201)&Parties (2,118 ) | 6,275 | 8,201 |
| Sale of T-Shirts | 14,190 | 12,600 |
| Massage Chair Rent Received | 1,850 | 2,500 |
| Temporary Smart Card Chgs. | 13,750 | 16,075 |
| Penalty Charges (Re-Instation-8 Members) | 50,500 | 5,65,364 |
| Advertisement Receipts | 1,00,000 | 20,000 |
| **Total Other Income for the month** | **49,00,396** | **54,69,721** |
| **Total income for the month (Sales+Other Income)** | **2,24,93,557** | **2,38,03,701** |
| **Less : Consumed Stock Value** | **1,20,44,233** | **1,28,08,767** |
| **Gross Income for the month** | **1,04,49,324** | **1,09,94,934** |
| **Less :Total Expenditure for the month** | **1,10,46,411** | **1,02,73,043** |
| **Net Excess of Income Over The Expenditure** | **(5,97,087)** | **7,21,891** |
| **OVER ALL EXCESS OF INCOME OVER** | | |
| **THE EXPENDITURE FOR THE MONTH** | **(5,97,087)** | **7,21,891** |

## PROVISIONAL INCOME & EXPENDITURE ACCOUNTS OF FNCC FOR THE MONTH OF JULY, 2026

### Monthly Report : Cards, Liquor, Canteen, Sports Center & Rooms

### Division of EXPENDITURE - JULY, 2026

| PARTICULARS | EXP. FOR THE MONTH JUNE'26 | EXP. FOR THE MONTH JULY'26 |
|---|---|---|
| **STAFF SALARIES-FNCC** | | |
| Salaries - Staff | 26,69,472 | 27,23,932 |
| Security Service - FNCC | 1,62,651 | 1,60,056 |
| EPF Contribution For Staff | 1,51,102 | 1,50,757 |
| E.S.I.Contribution For Staff | 6,897 | 6,314 |
| **Total Monthly FNCC Salaries** | **29,90,122** | **30,41,059** |
| **Other Payments to Staff** | | |
| Over Time Charges - Kitchen & Pub Staff | 1,40,913 | 1,89,710 |
| Over Time Charges - Security Guards | 5,484 | - |
| **Total Other Payments to Staff** | **1,46,397** | **1,89,710** |
| **Grand Total** | **31,36,519** | **32,30,769** |
| **OUT SOURCING SALARIES:** | | |
| Service Charges-House Keeping (A&M Facility Mgt.) | 4,21,026 | 4,71,508 |
| Service Charges-House Keeping (Samskruthi) | 78,939 | 1,24,378 |
| Service Charges-Waiters (A&M Facility Management) | 32,294 | 42,570 |
| Service Charges - Waiters (KMS) | 1,32,113 | 1,41,654 |
| House Keeping - OT Charges | 40,500 | 34,200 |
| Service Charges - Venus Manpower Consultancy | 15,44,014 | 17,17,582 |
| Security Service Charges (Kapston) | 3,83,983 | 3,93,082 |
| ODC Boys Charges (Out Sourcing Boys-Banquet Parties) | 2,23,125 | 2,40,671 |
| ODC Boys Charges (Out Sourcing Boys Regular Service) | 4,41,250 | 5,25,625 |
| **Total Monthly Outsourcing Salaries** | **32,97,244** | **36,91,270** |
| **GRAND TOTAL (FNCC & OUTSOURCING WAGES)** | **64,33,763** | **69,22,039** |
| **OTHER EXPENDITURE:** | | |
| Electricity Charges (after deducting from outlets - 46,840 & Solar Consumption - 11,103 units @ 11.20 - 1,24,354/-) | 8,31,061 | 7,77,001 |
| Water Charges-HMWS &SB (after deducting from outlets-5,670) | 13,448 | 8,587 |
| Bank Charges | 37,152 | 1,597 |
| Aqua Woga & Aqua Zumba Class charges | 35,000 | 35,000 |
| Pest Control Charges | 54,752 | 54,752 |
| Dobhi Charges | 36,000 | 36,532 |
| Tata Sky Charges | 22,359 | - |
| Postage & Courier charges | 95,886 | 91,409 |
| Internet Charges | 42,000 | - |
| Purchase - Dispossables | 1,53,211 | 1,79,463 |
| Purchase - Aquafina Water Bottles - 250 ML | 2,98,830 | 3,13,749 |
| Purchase - Parcel Bowls | 97,704 | 1,14,283 |
| Purchase - Foils | 1,23,616 | 1,38,029 |
| Purchase - Paper Napkins | 46,020 | 57,525 |
| Purchase - House Keeping Materials | 2,14,622 | 2,12,060 |

## PROVISIONAL INCOME & EXPENDITURE ACCOUNTS OF FNCC FOR THE MONTH OF JULY, 2026

### Monthly Report : Cards, Liquor, Canteen, Sports Center & Rooms

### Division of EXPENDITURE - JULY, 2026

| PARTICULARS | EXP. FOR THE MONTH JUNE'26 | EXP. FOR THE MONTH JULY'26 |
|---|---|---|
| Purchase - Sports Materials (Tennis Balls) | 27,142 | - |
| Telephone charges | 4,833 | 6,079 |
| Pooja Expenses | 2,000 | 2,000 |
| Printing & Stationery including News Letter | 1,73,004 | 1,20,028 |
| PVC Metalic Smart Cards Printing Charges | 5,000 | 3,000 |
| Legal Expenses | - | 36,000 |
| Professional Charges(VV Associates-Bar License renewal) | 25,000 | - |
| Conveyance exp. | 12,086 | 26,742 |
| Repairs & Maintenance charges - GENERAL | 1,76,068 | 2,34,493 |
| Repairs & Maintenance charges - Kitchen | 61,258 | 1,25,940 |
| Repairs & Maintenance Charges - Garden | 1,810 | 600 |
| Repairs & Maintenance Charges - Fire Equipment | 12,030 | 10,000 |
| Repairs&Maintenance Charges-Guest Room | 16,743 | 7,129 |
| Repairs & Maint. Chargs. Computers, Xerox & Printers | 18,084 | 9,835 |
| Repairs & Maintenance charges - Cards Section | - | 15,000 |
| Repairs & Maintenance charges - Clubman Billing Software | 45,000 | 3,09,629 |
| Repairs & Maintenance Charges - Swimming Pool | 29,500 | 29,000 |
| Repairs & Maintenance Charges - Sports Area | 7,500 | - |
| Annual Maintenance Charges- Air Conditioners | - | 25,104 |
| Annual Maintenance Charges- Lift | - | 66,725 |
| Annual Maintenance Charges- Gym Equipment | - | 35,400 |
| Maintenance Charges - Electrical | - | 11,118 |
| Maintenance Charges - Generator | - | 62,692 |
| Web site Renewal Charges / Development Chgs | 15,000 | - |
| SMS Charges | 42,373 | - |
| Medical Expenses | 1,483 | 5,210 |
| Tenet Diagnostic Lab Test Charges | 1,74,145 | 1,08,010 |
| Movie Expenses | 500 | 500 |
| Womens Entertainment Expenses (Regular) | 14,800 | 8,600 |
| Office Maintenance Exps. | 7,209 | 15,640 |
| Bar Licence Renewal Fees | 16,20,000 | - |
| Nowkarnama-Excise Dept | - | 25,000 |
| Transportation Charges \ Hamali chgs. | 6,319 | 23,543 |
| Transportation charges Liquor | 12,100 | 8,000 |
| **Total Other Expenditure** | **46,12,648** | **33,51,004** |
| **Total Expenditure for the month (Rs.)** | **1,10,46,411** | **1,02,73,043** |
| | | |
| | | |
| | | |

BALLY'S

# RULES OF FNCC

The following rules of FNCC are notified for favour information of Members and their compliance wherever necessary

## 1. GUESTS:

a) Maximum 4 (four) Guests are allowed along with one Member.

b) **Guest should accompany the Member concerned for their entry into the FNCC. Member should be present with his/her Guest to extend services to their Guests. Further Registration of Guests while entering the FNCC & presence of Member along with guests are compulsory to extend service to their guests. Members shall not leave the FNCC leaving their guests in FNCC.**

c) Member has to show Guests Registration coupon to the serving staff to claim service to his/her guests.

d) Members are not permitted to register other Member's guest on his/her membership.

e) Member who intends to bring more than 4 guests subject to a maximum of 12 guests, 12 hours advance intimation has to be given to the AGM to make necessary arrangements.

## 2. FOOD & LIQUOR FROM OUTSIDE:

Members and their Guests are strictly not allowed to bring outside food/beverages into the FNCC promises.

## 3. DRESS REGULATIONS:

Members and their Guests wearing Sports dress, i.e., Shorts, Track pants, V-neck shrugs, Collarless T-Shirts(in any form & style), Slippers will not be allowed in any part of the Center, except in Sports areas.

Administration reserves the right to refuse admission to anyone who is not properly dressed.

## 4. COMPLAINTS / GRIEVANCES / SUGGESTIONS OF MEMBERS:

i) No employee of the Centre shall be scolded reprimanded or Punished by a Member. Any grievance, complaints or suggestions of Members shall have to be communicated to the Secretary in writing through the Complaints / Suggestion Book at the reception.

ii) Members may communicate their complaints / grievances to the F&B Manager or the AGM through phone, AGM shall not be called for towards them. Members may contact them in person in office, if necessary.

## 5. PARKING OF VEHICLES:

i) Parking of vehicles in front of Sports Complex or nearby Parcels Section is not allowed. Members have to park their vehicles in the Parking yard only.

ii) Valet driver is available from 4pm to 10.30pm. Members can utilize his services for parking of their vehicles in Gate-I parking yard.

iii) Gate–2 parking is only for owner-driven vehicles. Members to please cooperate in this regard.

iv) Vehicles of anybody are not allowed to be kept in the FNCC during its closing ours.



EIPL

HMDA APPROVAL NO:
007483/LO/HMDA/1804/SMD/2024
TG RERA NO: P02400009115
rera.telangana.gov.in

TREASURE
TROVE

Own Your
*Private Estate*
Beside a Forest.

ONLY
**72 LUXURY VILLAS**
IN **22 ACRES**



*T&C APPLY

+91 91215 55555

Tukkuguda




# Observance of "DRESS CODE", "SILENCE" & "NO SMOKING" - A must.

| | |
|---|---|
| Every Day:<br>**Breakfast - 7.30 am to 10.30 am** | Every Day :<br>**Snacks - 07.30 pm to 10.30 pm** |
| Every Day :<br>**Lunch - 12.30 pm to 2.30 pm** | Every Day :<br>**Dinner - 07.00 pm to 10.30 pm** |
| Every Day :<br>**Tiffins - 04.30 pm to 7.30 pm** | Every Sunday:<br>**Buffet Breakfast - 7.30 am - 10.30 am**<br>**Buffet Lunch - 12.30 pm - 3.00 pm** |
| Every Saturday: **Screening of Movies 07.00 pm @ NTR Lawns** | Every Sunday:<br>**Tombola - 07.00 pm onwards** |

**HELP LINE for any other Information & Guidance:**
**Mr. P. Venkata Rao**
Asst. General Manager
Cell: 9908363000

**For any Accounts & Billing Issues Please Contact:**
**Mr. R.A.R Murthy**
Accounts Manager
Cell: 9949323603

**Guest Room No. 9010224415**

**Parcel No. 9010163444**

**SECURITY No. - 9010063135**







TWO LANDMARK PROJECTS. ONE PROMISE- EXCEPTIONAL LOW DENSITY LIVING